01-10-2023 ప్రాత:మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్ దాదా" రివైజ్ 31-12-95
మధువనం

"ఫరిశ్తాగా అయ్యి బాప్ దాదా యొక్క ఛత్రఛాయను మరియు ప్రేమను అనుభూతి చెయ్యండి"

ఈ రోజు విశ్వాన్ని సత్యమైన డైమండ్ సమానంగా మెరిపింపజేసేవారు, ప్రకృతిని కూడా డైమండ్ సమానంగా మెరిపింపజేసేవారు, విశ్వాత్మలలోని తమ డైరెక్ట్ పిల్లలను డైమండ్ లుగా తయారుచేసేవారు, అలాగే కొత్త సంవత్సరముతోపాటు కొత్త యుగాన్ని, కొత్త విశ్వాన్ని స్థాపన చేసే తండ్రి డైమండ్ లుగా తయారయ్యే పిల్లలను చూస్తున్నారు. సాకార స్వరూపములో కూడా బాప్ దాదా ఎదురుగా ఎంతమంది డైమండ్ లుగా మెరుస్తున్నారు మరియు విశ్వములోని మూలమూలల్లో నలువైపులా మెరుస్తున్న డైమండ్ లను చూస్తున్నారు. అందరి మస్తకంలో మెరుస్తున్న డైమండ్ లా ఉన్న ఆత్మ ఎంత మంచిగా అనిపిస్తుంది! ఎదురుగా మెరుస్తున్న ఆత్మా డైమండ్ లు ఉన్నారు మరియు ఇంతమంది సంగఠిత రూపంలో నలువైపులా డైమండ్ లే డైమండ్ లు, చూడటానికి ఈ దృశ్యము ఎంత ప్రియముగా అనిపిస్తుంది! మరి ఈ సంగఠన ఎవరిది? డైమండ్ లది కదా? నంబరువారుగా ఉన్నా కానీ మెరవటమైతే మెరుస్తున్నారు. మెరుస్తున్న డైమండ్ ల సభ తండ్రి ఎదురుగా ఉంది. మీరు కూడా ఏం చూస్తున్నారు? డైమండ్ నే చూస్తున్నారు కదా లేక శరీరాన్ని చూస్తున్నారా? 63 జన్మలు శరీరాన్నే చూసారు కానీ ఇప్పుడు శరీరములో మెరుస్తున్న డైమండ్ కనిపిస్తుందా లేక అది దాగి ఉంది కనుక ఒక్కోసారి కనిపిస్తుంది మరియు ఒక్కోసారి దాగిపోతుందా?

డైమండ్ జూబ్లీ కదా, మరి జూబ్లీలో ఏం చేస్తారు? ఏం అలంకరిస్తారు? ఈ రోజుల్లో రకరకాల లైట్లతో అలంకరణ ఎక్కువగా జరుగుతుంది. మీరు కూడా చెట్టుకు అక్కడక్కడ లైట్లు పెడతారు కదా? వారైతే ఒక్క రోజు కోసమే జూబ్లీని జరుపుకుంటారు లేక క్రిస్మస్ ను జరుపుకుంటారు లేక మరేదైనా ఉత్సవాన్ని జరుపుకుంటారు కానీ మీరు ఏం జరుపుకుంటున్నారు? డైమండ్ రోజు అని అంటారా లేక డైమండ్ సంవత్సరము అని అంటారా? (డైమండ్ సంవత్సరము). డైమండ్ సంవత్సరాన్ని జరుపుకుంటున్నారు - పక్కాయేనా? ఒకవేళ డైమండ్ సంవత్సరాన్ని జరుపుకుంటున్నాము అన్నదే అందరి దృఢ సంకల్పమైతే మీ నోట్లో గులాబ్ జామూన్. అయితే జరుపుకోవటము అనగా తయారవ్వటము. మరి మొత్తము సంవత్సరమంతా డైమండ్ గా అవుతారా లేక కొద్ది-కొద్దిగా మచ్చ పడుతుందా? బాప్ దాదా అయితే పిల్లల ఉల్లాస-ఉత్సాహాలను చూసి పదమాల రెట్లు డబుల్ శుభాకాంక్షలను ఇస్తారు. ఈ రోజు డబుల్ కదా, ఒకటేమో కొత్త సంవత్సరము, ఇంకొకటి డైమండ్ జూబ్లీ - ఇది రెండింటి సంగఠన. మరి డైమండ్ సంవత్సరములో బాప్ దాదా ఈ విశేషతనే చూడాలనుకుంటున్నారు - పిల్లలు ప్రతి ఒక్కరినీ ఎప్పుడు చూసినా, ఎవరిని చూసినా, వారు మెరుస్తున్న డైమండ్ గానే కనిపించాలి. మట్టిలో ఉన్న డైమండ్ గా కాదు, మెరుస్తున్న డైమండ్. మరి మొత్తం సంవత్సరానికి ఇటువంటి డైమండ్ గా అయ్యారా? ఎందుకంటే డైమండ్ గా అవుతాము కూడా మరియు డైమండ్ ను చూస్తాము కూడా అన్న సంకల్పాన్ని అయితే ఈ రోజే చెయ్యాలి కదా. అవతలివారు నల్లని బొగ్గులాంటి ఆత్మ అయినా, పూర్తిగా తమోగుణీ ఆత్మ అయినా, మీరు ఏం చూస్తారు? బొగ్గును చూస్తారా లేక డైమండ్ నా? డైమండ్ ను చూస్తారు, అచ్చా. మీ దృష్టి పడటం ద్వారా వారి నలుపుదనము కూడా తగ్గిపోతూ ఉంటుంది. డైమండ్ జూబ్లీలో ఈ సేవనే చెయ్యాలి కదా? అమృతవేళ నుండి మొదలుకుని రాత్రి వరకు ఎంతమంది సంబంధ-సంపర్కములోకి వచ్చినా, డైమండ్ గా అయ్యి డైమండ్ నే చూడాలి. ఈ విషయంలో దృఢంగా ఉన్నారా లేక డైమండ్ జూబ్లీని జరుపుకోవాలి కావున ప్రతి స్థానములో కేవలము రెండు-మూడు ఫంక్షన్లు చేసేసి డైమండ్ జూబ్లీ అయిపోయింది అని అనుకుంటారా? ఫంక్షన్లు చెయ్యండి, ఆహ్వానించండి, మేల్కొలపండి, ఇవైతే చెయ్యాల్సిందే మరియు చేస్తున్నారు కూడా కానీ కేవలం ఫంక్షన్లు చెయ్యటము మాత్రమే కాదు, ఈ డైమండ్ జూబ్లీలో డైమండ్ గా అయ్యి డైమండ్ ను చూడాలి, డైమండ్ గా తయారుచెయ్యాలి, ఇది ప్రతి రోజూ చేసే ఫంక్షన్. మరి రోజూ ఫంక్షన్ చేస్తారా లేక రెండు-నాలుగు రోజులు లేక వారం రోజులు చేస్తారా?

ఈ సంవత్సరంలో బాప్ దాదాకు విశేషంగా పిల్లలందరి పట్ల ఉన్న శుభమైన ఆశ అనండి లేక శ్రేష్ఠ శ్రీమతము అనండి, అది ఏమిటంటే - డైమండ్ గా తప్ప మరే విధంగానూ తయారవ్వకూడదు. ఏం జరిగినా సరే డైమండ్ పై మచ్చ పడనివ్వకండి. ఒకవేళ ఏదైనా విఘ్నానికి వశమైనా లేక స్వభావానికి వశమైనా మచ్చ పడినట్లే. విఘ్నాలైతే రావాలి

కదా! విఘ్న-వినాశకులు అన్న టైటిల్ ఉంది కావున విఘ్నాలు వస్తేనే కదా అవి వినాశనము అవుతాయి? ఒకవేళ ఎవరైనా విజయీ వ్యక్తి, శత్రువులు రాకూడదు కానీ నేను విజయీని అని అంటే ఎవరైనా అంగీకరిస్తారా? లేదు. కావున విఘ్నాలైతే వస్తాయి, ప్రకృతి ద్వారానైనా, ఆత్మల ద్వారానైనా, అనేక రకాల పరిస్థితుల ద్వారానైనా విఘ్నాలు వస్తాయి కానీ డైమండ్ లైన మీరు ఎంత శక్తిశాలిగా ఉండాలంటే మచ్చ ప్రభావము మీపై పడకూడదు. ఇలా ఉండటం వీలవుతుందా?

ఈ డైమండ్ జూబ్లీ సంవత్సరము మహాన్ సంవత్సరము. ఏ విధంగా కొన్ని విశేష మాసాలను జరుపుకుంటారు కదా, అలా ఈ డైమండ్ జూబ్లీ సంవత్సరము మహాన్ సంవత్సరము. బాప్ దాదా ఈ సంవత్సరములో అందరినీ నడుస్తూ, తిరుగుతూ ఉన్న ఫరిశ్తాలుగా చూడాలనుకుంటున్నారు. ఎంతో మంది ఏమంటారంటే - ఆత్మను చూడాలనే ప్రయత్నమునైతే చేస్తాము కానీ ఆత్మ చాలా చిన్నని బిందువు కదా, అందుకే శరీరము కనిపించేస్తుంది. కావున బాప్ దాదా అంటున్నారు - సరే, బిందువైతే జారిపోతుంది కానీ ఫరిశ్తా రూపమైతే పెద్ద శరీరము, అది బిందువైతే కాదు కదా! ఫరిశ్తా అనగా లైట్ ఆకారము. కనుక ఫరిశ్తా స్వరూపములో స్థితులై ప్రతి కర్మనూ చెయ్యండి. ఫరిశ్తా రూపములో కర్మ చెయ్యలేమని అనుకోకండి. చెయ్యగలరా లేక సాకార రూపము కావాలా? ఎందుకంటే సాకార శరీరము పట్ల అనేక జన్మల నుండి ప్రేమ ఉంది. అందుకే మర్చిపోవాలనుకున్నా మర్చిపోలేకపోతున్నారు. అందుకే తండ్రి అంటున్నారు - సరే, ఒకవేళ మీకు శరీరాన్ని చూడడమే అలవాటైపోతే ఏం ఫర్వాలేదు, ఇప్పుడు ప్రకాశ శరీరాన్ని చూడండి. శరీరమే కావాలంటే ఫరిశ్తా కూడా శరీరధారియే. మాకు శివబాబాపై మరియు బ్రహ్మాబాబాపై చాలా ప్రేమ ఉంది అని మీరందరూ అంటారు. మరి ప్రేమకు అర్థం సమానంగా అవ్వటము. కావున ఎలా అయితే బ్రహ్మాబాబా ఫరిశ్తా రూపములో ఉన్నారో, అలా బ్రహ్మాబాబా సమానంగా ఫరిశ్తా స్వరూపములో స్థితులై ప్రతి కర్మనూ చెయ్యండి ఎందుకంటే డైమండ్ జూబ్లీని జరుపుకుంటున్నారంటే స్థాపనా కార్యములో 60 సంవత్సరాలు సంపన్నమయ్యాయి. స్థాపనకు విశేషంగా నిమిత్తమైనది శివబాబాయే, కానీ నిమిత్తము బ్రహ్మాబాబా అయ్యారు. మీరు కూడా మిమ్మల్ని మీరు శివకుమారులు మరియు శివకుమారీలు అని పిలుచుకోరు, బ్రహ్మాకుమారులు-బ్రహ్మాకుమారీలు అని పిలుచుకుంటారు. కావున బ్రహ్మాబాబా యొక్క స్థాపనా కార్యానికి సంబంధించిన జూబ్లీని జరుపుకుంటున్నారు. ఎవరిదైతే జూబ్లీని జరుపుతారో, వారికి ఏమివ్వటం జరుగుతుంది? (కానుక), మరి మీరందరూ కానుకను ఇస్తారా? లేక ఈ గులాబీ పువ్వును తీసుకువచ్చి ఇచ్చి, ఆ కానుకను ఇచ్చేసాము అని అంటారా. కొంతమంది ఏనుగు బొమ్మను తీసుకొస్తారు, కొంతమంది గుర్రం బొమ్మను తీసుకొస్తారు, ఈ కానుకలన్నీ మనోరంజనం కోసం. ఈ మనోరంజనం కూడా మంచిదే. అందరూ వాటిని చూసి సంతోషిస్తారు. ఈ రోజు గుర్రం నాట్యం చేస్తుంది, ఈ రోజు మనిషి నాట్యం చేస్తున్నాడు అని ఆటబొమ్మలను చూసి సంతోషిస్తారు. వాటిని తీసుకురండి, ఫరవాలేదు కానీ బ్రహ్మాబాబా మనసుకు ఇష్టమైన ఏ కానుకను ఇస్తారు? చూడండి, ఎవరికైనా కానుకను ఇచ్చేటప్పుడు వారికి ఏమి ఇష్టము అన్నది చూడడం జరుగుతుంది. దీన్ని వీళ్ళు ఇష్టపడతారా, ఇష్టపడరా అన్నది చూస్తారు. మరి బ్రహ్మాబాబాకు ఏమి ఇష్టము? ఏ కానుక వారికి మంచిగా అనిపిస్తుంది? తండ్రి మనసుకు ఇష్టమైన కానుక - నడుస్తూ, తిరుగుతూ ఉన్న ఫరిశ్తా స్వరూపము. కావున ఫరిశ్తా సమానులుగా అవ్వండి. ఫరిశ్తా రూపములో ఎటువంటి విఘ్నము మీపై ప్రభావము వెయ్యదు. మీ సంకల్పాలు, వృత్తి, దృష్టి అన్నీ డబుల్ లైట్ గా అవుతాయి. మరి కానుకను ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నారా? (హాజీ). చూసుకోండి, మీది రికార్డ్ అవుతుంది. ఇది మంచి విషయము, స్వర్ణిమ ప్రపంచాన్ని తీసుకువచ్చేందుకు ఫరిశ్తాలుగా అయినట్లయితే, ఏ విధంగా డైమండ్ మెరుస్తుందో అలా మీ ఫరిశ్తా రూపము మెరుస్తుంది. ఈ అభ్యాసాన్ని బాగా చేస్తూ ఉండండి.

అమృతవేళ లేస్తూనే స్మృతిలోకి తెచ్చుకోండి - నేను ఎవరిని? ఫరిశ్తాను. సంకల్పమైతే చేస్తారు మరియు అలా ఉండాలని కోరుకుంటారు కూడా, అయినా మళ్ళీ తమ రిజల్టును చూసుకున్నప్పుడు లేక రాసి కూడా ఇస్తారు, అప్పుడు మెజారిటీ ఏమంటారంటే - ఎంతైతే కావాలనుకుంటున్నామో అంతగా అవ్వలేదు అని. 50 శాతం అయ్యింది, 60 శాతం అయ్యింది. మరి డైమండ్ జూబ్లీలో కూడా అలా పర్సెంటేజ్ లోనే అవుతారా లేక ఫుల్ గా అవుతారా? ఏమవుతుంది? డబుల్ విదేశీయులు చెప్పండి, పర్సెంటేజ్ ఉంటుందా? అవునా, కాదా? కొద్ది-కొద్దిగా అనుమతి ఇవ్వమంటారా! శక్తులలో పర్సెంటేజ్ ఉంటుందా? ఉల్లాసంతో చెప్పటం లేదు, ఆలోచించి చెప్తున్నారు. డబుల్ విదేశీయులైనా లేక భారతవాసులైనా, ఒకవేళ పర్సెంటేజ్ లేకుండా ఫుల్ పాస్ అయితే బ్రహ్మాబాబా ఏం చేస్తారో తెలుసా? (శభాష్ అంటారు). అంతేనా, కేవలం శభాష్ అనే అంటారా! ఇంకేమి చేస్తారు? ప్రతి రోజు మిమ్మల్ని అమృతవేళ తమ బాహువులలో ఇముడ్చుకుంటారు. బ్రహ్మాబాబా బాహువులలో, అతీంద్రియ సుఖములో ఊగుతున్నాము అని మీకు అనుభూతి కలుగుతుంది. పెద్ద-పెద్దగా ఆలింగనం చేసుకుంటారు. బ్రహ్మాబాబాకు పిల్లలపై

చాలా ప్రేమ ఉంది కదా, అందుకే అమృతవేళ ఆలింగనం చేసుకుంటారు, మరియు మొత్తము రోజంతటిలో ఏం లభిస్తుంది? ఏ విధంగా చిత్రాలలో చూపిస్తారు కదా - తుఫాను వచ్చినప్పుడు నీరు ఎక్కువైపోతే సర్పము ఛత్రఛాయగా అయ్యింది అని. వారైతే శ్రీకృష్ణుని గురించి స్థూల విషయాన్ని చూపించారు కానీ వాస్తవానికి ఇది ఆత్మిక విషయము. కావున ఎవరైతే ఫరిశ్తాగా అవుతారో వారి ఎదురుగా ఒకవేళ ఏదైనా పరిస్థితి వచ్చినా లేక ఎటువంటి విఘ్నము వచ్చినా, బాబా స్వయంగా మీ ఛత్రఛాయగా అవుతారు. చేసి చూడండి, ఎందుకంటే బాప్ దాదా ఊరికే అలా చెప్పరు. అచ్ఛా.

ఏ పిల్లలదైతే డైమండ్ జూబ్లీ ఉందో, వారు చేతులెత్తండి. ఇప్పుడు డైమండ్ జూబ్లీ వారితో బాప్ దాదా మాట్లాడుతారు. మీరైతే 14 సంవత్సరాలు యోగ తపస్యను చేసారు, అప్పుడు ఎన్ని విఘ్నాలు వచ్చాయి, కానీ మీకేమైనా అయిందా? అక్కడ బాప్ దాదా ఛత్రఛాయగా అయ్యారు కదా, ఎన్ని పెద్ద-పెద్ద విషయాలు జరిగాయి. మొత్తము ప్రపంచమంతా, ముఖ్యమైనవారు, నేతలు, గురువులు అందరూ వ్యతిరేకమైపోయారు, కేవలం బ్రహ్మాకుమారీలు ఒక్కరే స్థిరంగా ఉన్నారు, ప్రాక్టికల్ గా బెగ్గరీ జీవితాన్ని (పేద జీవితాన్ని) చూసారు, తపస్యా సమయంలో రకరకాల విఘ్నాలను కూడా చూసారు. తుపాకులు కూడా వచ్చాయి, ఖడ్గాలు కూడా వచ్చాయి, అన్నీ వచ్చాయి కానీ ఛత్రఛాయ ఉన్నది కదా. ఏదైనా నష్టం జరిగిందా? పాకిస్థాన్ ఏర్పడినప్పుడు వ్యక్తులు ఆ గొడవలకు భయపడి అన్నీ వదిలేసి పారిపోయారు. కానీ మీ విషయంలో టెన్నిస్ కోర్ట్ అంతా సామాన్లతో నిండిపోయింది ఎందుకంటే ఏవైతే మంచి వస్తువులుగా అనిపిస్తాయో, వాటిని ఎలా వదులుతారు, వాటిపై ప్రేమ ఉంటుంది కదా, అప్పట్లో సింధీవారు ఎవరైతే వ్యతిరేకంగా ఉండేవారో, వారు నిందించేవారు కూడా, అలాగే సామానులు కూడా ఇచ్చారు. మంచి-మంచి వస్తువులను చేతులు జోడించి ఇచ్చి - మీరే ఉపయోగించుకోండి అని చెప్పి వెళ్ళారు. కనుక ప్రపంచములోని వారికేమో అది అలజడి కానీ బ్రహ్మాకుమారీలకు 5 రూపాయలకే కూరగాయల బండి మొత్తం లభించేది. 5 రూపాయలకు కూరగాయలు. మీరు ఎంత ఆనందంగా కూరగాయలను తినేవారు. కావున ప్రపంచములోనివారు భయపడేవారు మరియు మీరు నాట్యము చేసేవారు. కావున ప్రాక్టికల్ గా చూసారు, బ్రహ్మాబాబా మరియు దాదా - ఇరువురూ ఛత్రఛాయగా అయ్యి ఎంత సురక్షితంగా స్థాపనా కార్యాన్ని చేసారు. మరి వీరికి అనుభవం ఉన్నప్పుడు మీరు అనుభవం చెయ్యలేరా? ముందు మీరు. ఏం కావాలన్నా, ఎంత కావాలన్నా అంత ఈ డైమండ్ సంవత్సరంలో ఛత్రఛాయను మరియు బ్రహ్మాబాబా ప్రేమను ప్రాక్టికల్ గా అనుభవం చెయ్యగలరు. ఇది ఈ సంవత్సరానికి ఉన్న వరదానము అనగా సహజ ప్రాప్తి. ఎక్కువ పురుషార్థం చెయ్యవలసిన అవసరం ఉండదు. పురుషార్థంతో అలసిపోతారు కదా. ఎప్పుడైనా, ఎవరైనా పురుషార్థం చేసి అలసిపోతే ఆ సమయంలో బాప్ దాదాకు వారి ముఖాన్ని చూస్తే దయ కూడా చాలా కలుగుతుంది. మరి ఇప్పుడు ఏం చేస్తారు? ఏ విధంగా తయారవుతారు? ఫరిశ్తా. ఫరిశ్తా రూపంలో నడవటం-తిరగటం, ఇదే డైమండ్ గా అవ్వటము ఎందుకంటే ఏదైతే చాలా ఖరీదైన, విలువైన, మచ్చ లేని డైమండ్ ఉంటుందో, దాని గుర్తు ఏమిటి? దానిని లైట్ ఎదురుగా పెడితే అది మెరుస్తుంది మరియు మెరిసేటప్పుడు దాని నుండి కిరణాలు వెలువడుతాయి, వాటిలో రకరకాల రంగులు కనిపిస్తాయి. అలాగే, మీరు ఎప్పుడైతే రియల్ డైమండ్ గా అవుతారో, ఫరిశ్తాగా అవుతారో, అప్పుడు మీ ఫరిశ్తా స్వరూపము నుండి ఈ అష్ట శక్తులు కనిపిస్తాయి. ఎలాగైతే ఆ రంగులు కిరణాల రూపంలో కనిపిస్తాయో, అలా మీరు డైమండ్ గా అనగా ఫరిశ్తా రూపంగా అయినట్లయితే నడుస్తూ-తిరుగుతూ ఉన్న మీ ద్వారా అష్ట శక్తుల కిరణాల అనుభూతి కలుగుతుంది. కొందరికి మీ నుండి సహన శక్తి యొక్క ఫీలింగ్ వస్తుంది, కొందరికి మీ నుండి నిర్ణయ శక్తి యొక్క ఫీలింగ్ వస్తుంది, కొందరికి ఒక శక్తి, మరికొందరికి మరొక శక్తి యొక్క ఫీలింగ్ కలుగుతుంది. మీరు ఎంత ఎక్కువ అభ్యాసము చేస్తే, ఇప్పుడు రేపటి నుండి కొత్త సంవత్సరము కూడా ప్రారంభమవుతుంది మరియు డైమండ్ జూబ్లీ కూడా ప్రారంభమవుతుంది, కనుక రేపటి నుండి అనగా మొదటి మాసము అయిన జనవరి నుండి, ఆ ఒక్క మాసములో మీరు ఫరిశ్తా రూపములో అభ్యాసము చేస్తే, రెండో మానము వచ్చినప్పుడు అందులో మీ అభ్యాసము ఇంకా పెరుగుతుంది, మూడో మాసములో ఇంకా పెరుగుతుంది, మరియు ఎంతెంతగా పెరుగుతూ ఉంటుందో, అంతంతగానే మీ ద్వారా ఇతరులకు అనుభూతి కలుగుతుంది. అర్థమైందా? కావున ఇది బ్రహ్మాబాబాకు ఇచ్చే కానుక. అందరూ ఇస్తారా లేక కొందరే ఇస్తారా?

అచ్ఛా, మధుబన్ వారు కూడా కానుకను ఇస్తారు కదా! మధుబన్ వారైతే హాజీ అనటంలో తెలివైనవారు. (జ్ఞాన సరోవర్ లో కూడా మురళిని వింటున్నారు) జ్ఞాన సరోవర్ వారు ఫరిశ్తాలుగా అయిపోతారు మరియు ఈ అనువాదం చేసేవారు, మైక్ ఏర్పాట్లు చేసేవారు, లైట్ ఏర్పాట్లు చేసేవారు, అందరూ డబుల్ లైట్ గా, ఫరిశ్తాగా అవ్వాలి. కష్టమనిపించటం లేదు కదా? 63 జన్మలుగా ఈ శరీరంపై ప్రేమ ఉంది, మరి కష్టమనిపించిందా? ఎవరైతే దృఢ నిశ్చయం పెట్టుకుంటారో,

నిశ్చయం పెట్టుకున్నందుకు లభించే విజయము ఎప్పుడూ చలించదు. పంచ తత్వాలు మరియు ఆత్మలు ఎంతగా ఎదిరించినా కానీ వారు ఎదిరిస్తారు మరియు మీరు ఇముడ్చుకునే శక్తి ద్వారా ఆ ఎదిరించడాన్ని ఇముడ్చుకుంటారు ఎందుకంటే చలించని నిశ్చయము ఉంది. స్థాపన యొక్క ఈ 60 సంవత్సరాల ఏవైతే గడిచాయో, అందులో ఆది నుండి అద్భుతమంతా బ్రహ్మాబాబా మరియు అనన్యులైన పిల్లలదే. ఎప్పుడూ నిశ్చయంలో అలజడి కలగలేదు. విజయం తప్పకుండా రానే వస్తుంది - అని బ్రహ్మాబాబా ఎప్పుడూ ఈ మాటనే అనేవారు.

ఈ రోజు బ్రహ్మాబాబా పిల్లలందరికీ విశేషంగా శుభాకాంక్షలను మరియు చాలా-చాలా ప్రేమను ఇచ్చారు. ఎంతమంది ఉన్నా కానీ, నాలుగు లక్షల మంది ఉన్నా లేక 14 లక్షల మంది ఉన్నా, బ్రహ్మాబాబా బాహువులు ఎంత పెద్దవి అంటే 14 లక్షల మంది కూడా ఒకేసారి బాహువులలో ఇమిడిపోగలరు, అందుకే పరమాత్మను భక్తి మార్గంలో విరాట రూపములో చూపిస్తారు, ఆ రూపములో అన్నీ ఇమిడిపోయాయి. కావున అందరూ బ్రహ్మాబాబా భుజాలలో ఇమిడిపోయారు. ఏమి జరిగినా సరే, చిన్న పిల్లలు ఏం చేస్తారు, ఒకవేళ ఎవరైనా వారిని ఏదైనా అన్నా లేక ఏదైనా జరిగినా వారు తల్లి లేక తండ్రి బాహువులలో ఇమిడిపోతారు. అలాగే జరుగుతుంది కదా! మరి మీరు కూడా అలాగే చెయ్యండి. మీరు పిల్లలే కదా లేక ఇప్పుడు పెద్దవారైపోయారా? 100 సంవత్సరాలవారైనా కూడా బాబా ముందు చిన్న పిల్లలే. కనుక మీకు కూడా ఏదైనా జరిగితే, వెంటనే బ్రహ్మాబాబా బాహువులలో ఇమిడిపోండి, అంతే. ఇదైతే సహజమే కదా? అచ్చా.

నలువైపులా ఉన్న మెరుస్తున్న సత్యమైన డైమండ్ లకు, సదా నిశ్చయము మరియు దృఢ సంకల్పము ద్వారా స్వయాన్ని సత్యమైన డైమండ్ గా తయారుచేసుకుని ఇతరులను కూడా అలా తయారుచేసేవారికి, సదా బాప్ దాదా సమానంగా డబుల్ లైట్ ఫరిశ్తా స్వరూపములో స్థితులయ్యే శ్రేష్ఠ ఆత్మలకు, సదా తండ్రి మరియు సేవలలో సదా బిజీగా ఉండేవారు, మాయాజీతుల నుండి విశ్వ రాజ్యభాగ్యాన్ని గెలుచుకునే అటువంటి సంగమయుగీ డైమండ్ లకు బాప్ దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

వరదానము:- సదా సురక్షితమైన స్థానములో ఉంటూ నిర్భయముగా మరియు నిశ్చింతగా ఉండే బాప్ దాదా యొక్క హృదయ సింహాసనాధికారీ భవ

బాప్ దాదా యొక్క హృదయ సింహాసనము సర్వ శ్రేష్ఠ స్థానము. ఎవరైతే సదా తండ్రి హృదయ సింహాసనాధికారులుగా ఉంటారో, వారే సురక్షితముగా ఉంటారు. వారి వద్దకు మాయ రాలేదు. ఇటువంటి హృదయ సింహాసనాధికారీ ఆత్మ నిర్భయముగా, నిశ్చింతగా ఉంటుంది - ఇది నిశ్చితము, తప్పకుండా జరుగుతుంది. కావున హృదయ సింహాసనముపై కూర్చోండి. ఇప్పుడు మేము బాప్ దాదా హృదయ సింహాసనాధికారులుగా ఉన్నాము మరియు అనేక జన్మలు రాజ్య సింహాసనాధికారులుగా అవుతాము అన్న ఇదే నషాలో ఉండండి. ఈ ఆత్మిక నషాలో ఉండడం ద్వారా దుఃఖపు అల రాలేదు.

స్లోగన్:- బుద్ధిపై ఏ విధమైన భారము ఉండకూడదు, అప్పుడు డబుల్ లైట్ ఫరిశ్తా అని అంటారు.

ఈ మాసములోని మురళీలన్నీ (ఈశ్వరీయ మహావాక్యాలు) నిరాకార పరమాత్మ అయిన శివుడు బ్రహ్మ ముఖ కమలము ద్వారా తమ బ్రహ్మావత్సలకు అనగా బ్రహ్మకుమారులు మరియు బ్రహ్మకుమారీల సమ్ముఖంలో 18-1-1969 కంటే ముందు ఉచ్చరించినవి. ఇవి కేవలము బ్రహ్మకుమారీస్ సంస్థలోని టీచరు అక్కయ్యల ద్వారా రెగ్యులర్ బి.కే.విద్యార్థులకు వినిపించటము కోసము మాత్రమే ఉన్నాయి.